# ఆపద్బాంధవుడిలా ఆదుకుంటా

- ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీలకతీతంగా సాయం చేస్తా..
- కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే
- నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్


మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారానికి భారీగా హాజరైన ప్రజలు


మంత్రికి తిలకం దిద్దుతున్న మహిళ


కూలీలతో కలిసి కలుపు తీస్తున్న మంత్రి

పాలమూరు, నవంబర్ 14 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం బొక్కలోనిపల్లి, తెలుగుగూడెం, జమిస్తాపూర్ గ్రామాల్లో ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయన్నారు. కరెంటు, సాగునీరు, ఉపాధి ఇలా అన్ని విధాలుగా అన్యాయం చేసి ప్రజలు గోసపడేలా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేండ్లలోనే 55 ఏండ్ల అభివృద్ధి చేశామన్నారు. అనంతరం మార్గమధ్యలో తెలుగుగూడెం వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మంత్రి ముచ్చటించారు. కూలీలతో కలిసి కలుపు తీశారు. ఈ సందర్భంగా కూలీలు మంత్రితో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతులను ఆదుకున్న బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటువేసి అండగా నిలవాలని మంత్రి కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందిస్తామని మంత్రి తెలిపారు. తెలంగాణలో అమలువుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేవన్నారు. అన్నిరంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తాగునీటి కష్టాలు తీర్చామని, మహబూబ్‌నగర్‌ను ఊహించని విధంగా తక్కువ సమయంలోనే అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

మహబూబ్‌నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జి.రాంచందయ్య, రఘు, రమేశ్ తదితర నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ సుధాశ్రీ, వైస్ ఎంపీపీ అనిత, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, జేపీఎన్‌సీ కళాశాల చైర్మన్ రవికుమార్, సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, రాంచంద్రయ్య, మమత, ఉపసర్పంచ్ మొగులయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో ప్రచారం..**

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 14 : కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంట్, బీఆర్ఎస్ వస్తే మూడు పంటలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం 42వ వార్డు అంబేద్కర్‌నగర్, జగ్జీవన్‌నగర్, వేపూరిగేరి, 49వ వార్డు సుభాశ్‌నగర్, వడ్డెరబస్తీలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రికి ప్రజలు పూల వర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు. అనంతరం హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎన్నిలక ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ కోరమోని వెంకటయ్య, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, కౌన్సిలర్లు పుష్పావతి, రామ్‌లక్ష్మణ్, యాదమ్మ, వనజ పాల్గొన్నారు.

# మోసకారులను ప్రజలు నమ్మరు

- ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి
- భూగర్భ, గనుల శాఖల మంత్రి మహేందర్ రెడ్డి


మంత్రి మహేందర్‌డ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ జ్యోతిబాలరాజు

కోస్గి, నవంబర్ 14 : మోసలకు పాల్పడి, ప్రలోభ పెట్టేవారిని ప్రజలు నమ్మరని, ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని భూగర్భ, గనుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో కోస్గి మండలం చెన్నారం గ్రామ ఎంపీటీసీ జ్యోతిబాలరాజు హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలతో, ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే నమ్మరన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అభివృద్ధి నిరోధకులను నమ్మితే మళ్లీ అంధకారం తప్పదన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సాయిలు, పోశప్ప, రవీందర్ రెడ్డి, నర్సింహులు, అన్నపూర్ణ, నిరంజన్‌రెడ్డి, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నర్వ, నవంబర్ 14 : సీఎం కేసీఆర్ సారథ్యంలో దేశం గర్వించేలా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్వ మండలం పాతర్చేడ్‌లో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. రైతుల కష్టాలు తెలిసినవాడినని, సమస్యలు రాకుండా అండగా ఉంటానన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేస్తున్నారని, అంతేకాకుండా రైతుబంధు, రైతుబీమా పథకాలతో అండగా నిలుస్తున్నారన్నారు. ఇప్పుడిప్పుడే పచ్చబడుతున్న పల్లెలు మరింత అభివృద్ధి చెందాలంటే కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం న్యాయం, ధర్మం వైపు ఉంటుందని, అభివృద్ధి చేసిన చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ జయరాములుశెట్టి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి రామకృష్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు అధికారమిస్తే అంధకారమే..

- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- నవాబ్‌పేట మండలంలో ఇంటింటి ప్రచారం


దాయపంతులపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, నవంబర్ 14 : కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే గ్రామాలన్నీ మళ్లీ అంధకారంలో మగ్గాల్సి వస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని దాయపంతులపల్లి, కారుకొండ, కాకర్లపహాడ్ గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 55ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ కనీసం తాగునీరు కూడా ఇచ్చేందుకు చాతకాలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రజల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని వివరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ హామీలను నమ్మిన ప్రజలు ఓటేసిన పాపానికి నరకం అనుబవిస్తున్నారని తెలిపారు. 5గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు, ఎరువు బస్తాల కొరత, తాగునీటి ఎద్దడి తప్పవన్నారు. ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సిములు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములునాయక్, సర్పంచులు గోపాల్ గౌడ్, లలితమ్మ, లక్ష్మమ్మ, జంగమ్మ, ఎంపీటీసీ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తాహేర్, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ శీనయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాంప్రసాద్, యూత్ వింగ్ మండల అధ్యక్షుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి


- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- ధన్వాడ మండలంలో ప్రచారం

ధన్వాడ, నవంబర్ 14 : నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కుర్వగేరి, ఎన్‌టీఆర్ కాలనీ, కేశవనగర్, దళితవాడ, మారుతినగర్, లక్ష్మీగడ్డవీధి, బీసీ కాలనీ, అప్పాన్‌పల్లి, కంసాన్‌పల్లి, మందిపల్లి పాతతండా, కొత్త తండా, గోటూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్మే మట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా నియోజకవర్గ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ధన్వాడకు పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయం, మార్కెట్‌యార్డు, గ్రామపంచాయతీ కార్యాలయం, డీగ్రీ కళాశాలను మంజూరు చేయించానన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత మాటలు నమ్మకుండా ప్రజల మంచి కోసం పనిచేసేవారికి ఓటు వేయాలని కోరారు. అనంతరం గోటూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ ప్రభాకర్, ధన్వాడ టీడీపీ నాయకుడు భాస్కర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, జెడ్పీటీసీ విమలాదేవి, పేట జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వహీద్, సర్పంచులు అమరేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు సుధీర్‌కుమార్, కొండమ్మ, కడపయ్య, నాయకులు ఎం.వెంకట్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాజేందర్‌గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


కారుగుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కు లేదు

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


కారుగుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 14 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో చెప్పాలని, 55ఏండ్ల పాలనలో పాలమూరును ఎడారిగా మార్చి ఎందరో అన్నదాతల ఆత్మహత్యలకు కారణమైందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం మండలంలోని రాయినిపేట, ముమ్మాళ్లపల్లి, విలియంకొండతండా, విలియంకొండ, నాచారంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేండ్లుగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు అడ్రస్ లేకుండా ఇప్పుడొచ్చి ఏదో చేస్తామని చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అనంతరం నాచారంపేటతండాలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.